

# మనం నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం | 07 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 5


# పకడ్బందీగా పదో తరగతి పరీక్షల నిర్వహణ

## నార్కట్ పల్లి, నల్గొండ మండలాల్లో కలెక్టర్ పర్యటన
## పరీక్షా కేంద్రాల తనిఖీ – నర్సరీల పరిశీలన

**నల్గొండ, ఏప్రిల్ 6(మనం న్యూస్) :** జిల్లా కలెక్టర్ టి.వినయ్ క్రిష్ణా రెడ్డి గురువారం నార్కట్ పల్లి,నల్గొండ మండలం లలో విస్తృతం గా పర్యటించారు. నార్కట్ పల్లి మండల కేంద్రం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎస్.పి.అర్.హై స్కూల్ లో జరుగుతున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి పరీక్షల నిర్వహణ పరిశీలించి తగిన సూచనలు చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు నిర్వహణ కోసం ఇప్పటికే ప్రభుత్వం సూచనల మేరకు అన్ని చర్యలు తీసుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, మాస్ కాపింగ్ జరగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి జిరాక్స్ సెంటర్ లను మూసి వేయడం జరిగిందని పోలీసు సిబ్బందితో నిరంతరం భద్రత కల్పిస్తున్నామని పరీక్ష విధుల లో పాల్గొనే సిబ్బందినీ సైతం అప్రమత్తం చేయడం జరుగుతుందని, ఇతరులను ఎవరిని పరీక్షా కేంద్రాల వద్దకు ఎట్టి పరిస్థితిలో అనుమతించడం లేదన్నారు. ప్రతిరోజు టెలికాన్ఫరెన్స్ ద్వారా సిబ్బందిని అప్రమత్తం చేయడం జరుగుతుందని ఎం.పి.డి. ఓ లు,తహశీల్దార్ లు,అధికారులతో ప్రత్యేకంగా పరీక్ష సెంటర్ల తనిఖీలు చేయించడం జరుగుతుందని జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు సజావుగా కొనసాగుతున్నాయని అన్నారు,



**కంటి వెలుగు శిబిరం,నర్సరీ తనిఖీ**

18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకునేలా అవగాహన కల్పించి శిబిరాలకు వచ్చేలా చూడాలని జిల్లా కలెక్టర్ వినయ్ క్రిష్ణా రెడ్డి అన్నారు. గురువారం నార్కట్ పల్లి చౌఢం పల్లి గ్రామం లో కంటి వెలుగు శిబిరాన్ని తనిఖీ చేశారు. కంటి వెలుగు పరీక్షల కోసం శిబిరాలకు వచ్చే ప్రజలకు అన్ని వసతులు కల్పించాలని అన్నారు.ప్రతి రోజూ ఎంత మంది శిబిరాలకు వస్తున్నారు. ఎంత మంది కి పరీక్షలు నిర్వహిస్తున్నారు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు పైబడిన వారందరికీ ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తున్నందున కంటి సమస్యలతో బాధపడుతున్న ఉన్న వారందరు ఇట్టి శిబిరాలలో కంటి పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు జూన్ 15 వరకు కొనసాగు కంటి వెలుగు శిబిరాలకు అత్యధిక సంఖ్యలో ప్రజలు వినియోగించుకునేలా గ్రామాలలో అవగాహన కలిగించి, ప్రతి రోజు కనీసం 150 మందికి పైగా స్క్రీనింగ్ చేసేలా ఆశా కార్యకర్తలు, ఏ.యెన్.ఏం. లు, మహిళా సంఘ సంఘ సభ్యులు కృషి చేయాలన్నారు. అనంతరం గ్రామం లో నర్సరీ తనిఖీ చేశారు.నర్సరీ లో మొక్కల ను పరిశీలించి మొక్కల కు బోర్డ్ లు ఏర్పాటు చేయాలని,మొక్కల జర్మినేషన్ పరిశీలించి హరిత హరం నాటికి మొక్కలు సిద్ధం చేయాలని సూచించారు.

అనంతరం నల్గొండ మండలం అనె పర్తి గ్రామం లో నర్సరీ తనిఖీ చేశారు.నర్సరీ ప్రవేశం వద్ద అర్చి ఏర్పాటు చేయాలని, మొక్కల గ్యాప్ లు లేకుండా చూడాలని అన్నారు.పక్కన వున్న వైకుంఠ ధామం ను తనిఖీ చేసి అర్చ్ ఏర్పాటు చేయాలని,ఎంతో ఖర్చు పెట్టే ప్రజల సౌకర్యార్థం నిర్మించిన వైకుంఠ ధామం ను వినియోగం లోకి తీసుకు రావాలని అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట నార్కట్ పల్లి ఎం.పి.డి. ఓ యాధగిరి,నల్గొండ ఎం.పి.డి. ఓ శ్రీనివాస్ రెడ్డి,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో గ్రామాలకు మహర్దశ

## – పల్లెపల్లెకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే సైదిరెడ్డి

**హుజూర్‌నగర్, ఏప్రిల్‌3, మనం న్యూస్‌:** ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో గ్రామాలకు మహర్ధశ అని, అన్నివర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో రూ. 60లక్షలతో సీసీరోడ్డు పనులు ప్రారంభించి,రూ. 8లక్షల వేయంతో యాదవ్ కమ్యూనిటి హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, రూ. 20లక్షలతో నిర్మిస్తున్న గ్రామపంచాయితీ కార్యాలయానికి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాల వైపు దేశం యావత్ చూస్తుందని ప్రభుత్వ సంక్షేమ పథకాలను పల్లెపల్లెన ప్రతిఇంటికి అందించే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన ఉందని అన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో రూ. 3500 కోట్ల రూపాయలతో మూడున్నర సంవత్సరాల కాలంలో ఎన్నో అభివద్ధి పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్ పత్తిపాటి రమ్యానాగరాజు, చావా వీరభద్రరావు, దొంతగాని శ్రీనివాస్, ఎంపీటీసీ విజయలక్ష్మీ, మండల ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.



**సీతారామచంద్రస్వామి పాలకవర్గం ప్రమాణస్వీకారం...**

మండల పరిదిలోని లింగగిరి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ నూతన పాలకవర్గం చే గురువారం దేవదాయ శాఖ అధికారులు, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ పరిశీలకులు రమేష్, ఈవో గుజ్జుల కొండారెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఉద్దోజు భిక్షమాచారి, కవిత, లక్ష్మయ్య, అంజయ్య, ప్రధాన అర్చకులు దామోదరచార్యులు, సర్పంచ్ కర్నాటి అంజిరెడ్డి, ఎంపీటీసీ విజయలక్ష్మీ, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి

## గొర్రెల మేకల పెంపకదారులు సంఘం డిమాండ్

**చండూర్, ఏప్రిల్ 5(మనం న్యూస్) :** అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని గొర్రెల మేకల పెంపకదారుల సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం, అవిసెట్టి శంకరయ్య అన్నారు. గురువారం గట్టుపల మండల కేంద్రంలో గొర్రెల మేకల పెంపకదారుల సంఘం ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2004 సంవత్సరంలోఆనాటి ప్రభుత్వం గోపాల కృష్ణ గొర్రెల మేకల పెంపక దారుల సహకార సంఘానికి అప్పుడు ఐదు ఎకరాల భూమి ఇచ్చిందని, ఆ భూమిని అప్పుడు అమ్మిన వారు,వారి పేరు మీద 20 గుంటల భూమి ని అక్రమంగ తన కుమారుని పైన ఆ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వెంటనే రద్దు చేయాలని వారు కోరారు. సర్వేనెంబర్ 234/అ /2. ఖాతా నెంబర్60451 దాసరి వెంకటయ్య, దాసరి యాదయ్య వీరిద్దరి తండ్రి పేరు రాములు అని, ఆనాడు ప్రభుత్వం వీరిద్దరి వద్దభూమిని కొనుగోలు చేయడం జరిగిందని వారన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తర్వాత ధరణి పోర్టల్ వచ్చిన తర్వాత నాలుగు ఎకరాల 20 గుంటల భూమి సూచిస్తుందని, దాసర వెంకటయ్య కుమారుడు దాసరి శ్రీకాంత్ పేరు మీద అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, ఆ రిజిస్టర్ వెంటనే రద్దు చేయాలని గట్టుప్పల తహసిల్దార్ కోరగా, వారు వెంటనే స్పందించారు., ఆ భూమిని పట్టా కాకుండా సొసైటీకి దక్కేలా ప్రయత్నం చేస్తానని వారు తెలిపారని ఆయన అన్నారు. 20 గుంటల భూమిని అంతంపేట గొర్రెల మేకల పెంపకదారుల సహకార సంఘం సొసైటీ కి అప్పగించవలసిందిగా ప్రభుత్వానికి కోరారు



# 35 ఏళ్లలో జానారెడ్డి చేసిందేమీ లేదు

## సాగర్ వెనుకబాటుకు ఆయనే కారణం
## ఎంఎల్ఏ నోముల భగత్‌కుమార్

**త్రిపురారం, ఏప్రిల్ 5(మనం న్యూస్):** త్రిపురారం మండల కేంద్రం, అనుముల సుశీల నర్సింహా రెడ్డి ఫంక్షన్ హాల్ లో నాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథితులు గా హాజరైన రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ , జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు , రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా లచ్య తండా గ్రామానికి చెందిన సుమారు 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు పార్టీలోకి సాధనంగా ఎంఎల్ఏ ఆహ్వానించారు. అనంతరం ఎంఎల్ఏ మాట్లాడుతూ పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీ ప్రతిష్టకు కృషి చేయాలన్నారు. 35 ఏళ్లలో జానారెడ్డి నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదు. 70 ఏళ్ల వయసులో ఇంకా ఆయన చేయబోయేది కూడా ఏమీ లేదు, సాగర్ వెనుక బాటుతనానికి జానారెడ్డె కారణమని అన్నారు. గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. తెలంగాణలో ఎన్నికలు ఏవైనా విజయం బిఆర్ఎస్ పార్టీదేనన్నారు. తెలంగాణలో బిజెపి పార్టీకి ఉనికి లేదు. కాంగ్రెస్ పార్టీకి క్యాడర్ లేదని విమర్శించారు. ఈ కార్యక్రమం లో నిడమానూరు,హలియా మార్కెట్ చైర్మన్ లు మర్ల చంద్రారెడ్డి, జవ్వాజి వెంకటేశ్వర్లు,కఅఇఖ చైర్మన్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ జైరాం నాయక్, మాజీ ఎంపీపీ ధూళిపాళ్ళ రాంచంద్రయ్య,మాజీ మార్కెట్ చైర్మన్ కామెర్ల జానయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామలింగయ్య,జిల్లా నాయకుడు పెద్దబోయిన శ్రీనివాస్ యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి వెంకటాచారి,మండల యూత్ అధ్యక్షుడు ధనవత్ రవి నాయక్ మండల మహిళా అధ్యక్షురాలు మంద ధనలక్ష్మి, మండల ఖఇ సెల్ అధ్యక్షుడు అవిరెండ్ల సైదులు,మండల నాయకులు మడుపు వెంకటేశ్వర్లు, కలకొండ వెంకటేశ్వర్లు, బైరం కృష్ణ, ఇండ్ల నాగరాజు,సర్పంచ్ లు అనుముల శ్రీనివాస్ రెడ్డి, సుశీల్ నాయక్, శ్రవణ్ కుమార్, హన్మంత్ నాయక్,వెంకట్ రెడ్డి, రామయ్య, పాల్గొన్నారు.



# బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షుడు పాషా ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

**కోదాడ, ఏప్రిల్ 6 (మనం న్యూస్)** : తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి పదో తరగతి పరీక్షలకు సంబంధించిన హిందీ పేపర్ లీకేజ్ విషయంలో ప్రధాన నిందితుడిగా వ్యవహరించిన బండి సంజయ్ దిష్టిబొమ్మని కోదాడ పట్టణం ఖమ్మం క్రాస్ రోడ్ లో టిఆర్ఎస్వి ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగింది.ఈ సందర్భంగా బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షుడు పాషా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి పర్వలేక బిజెపి పార్టీ స్వార్థ ప్రయోజనాల కోసం ప్రభుత్వం మీద బురదజల్లే ప్రయత్నాలు చేసే క్రమంలో బిజెపి పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్ ఇలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చేయించడం సిగ్గుమాలిన పని అన్నారు,బిజెపి ప్రధాన ఉద్దేశం రాష్ట్రంలో మతక లోహాలు సృష్టించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ వారు పైశాచిక ఆనందం పొందటం,అదేవిధంగా కొన్ని లక్షల మంది విద్యార్థిని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటం చాలా హేయమైన చర్య అని అన్నారు.ఒకపక్క తెలంగాణ ప్రభుత్వం పేద విద్యార్థుల గురించి గురుకులాలు విదేశీ విద్యకి ప్రభుత్వాన్ని నుంచి ఆర్థిక సహాయం తోడ్పాటు నాణ్యమైన విద్యని అందించి వారి ఉజ్వల భవిష్యత్తుకి బంగారు బాటలు వేస్తుంటే బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మాత్రం వారి రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం విద్యార్థుల జీవితాలతో ఇలా చలగాటమాడటం కరెక్ట్ కాదు అన్నారు.ఎంతోమంది విద్యార్థి అమరవీరులు వారి ప్రాణాన్ని



సైతం పరంగా పెట్టి సాధించుకున్న ఈ తెలంగాణలో మీలాంటి స్వార్థ రాజకీయాల చేసే వారికి రానున్న రోజుల్లో విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో మీరు చేసే అవినీతి అక్రమ కేసులు గురించి తెలంగాణ సమాజానికి వివరించి తగిన గుణపాఠం చెప్తాం అని అన్నారు.అదేవిధంగా నిన్న జరిగిన పదవ తరగతి పరీక్ష పేపర్ లీక్ సంఘటనలో ఎవరైనా విద్యార్థినీ విద్యార్థులు మానసిక ధైర్యం కోల్పోయి ఏమైనా అనుకోని సంఘటనలు జరిగితే చూస్తూ ఊరుకోమని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మీ బీజేపీ ఆఫీసుల్ని బిఆర్ఎస్వీ విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో ముట్టడించి ధ్వంసం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కోదాడ పట్టణ టిఆర్ఎస్వి అధ్యక్షుడు వంశీ,టిఆర్ఎస్ పార్టీ కోదాడ పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీ బత్తుల ఉపేందర,ప్రధాన కార్యదర్శి అఖిల్,విద్యార్థి నాయకులు అఖిల్, ఆసిఫ్, వంశీ, తరుణ్,నాగరాజు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా ఏపూరి సతీష్

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 6 (మనం న్యూస్):** ఏఐసిసి ఆదేశాల మేరకు తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సూచనల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుంభం అనిల్



కుమార్ రెడ్డి గురువారం మండల కేంద్రానికి చెందిన ఏపూరి సతీష్ ను మండల అధ్యక్షులుగా ప్రకటించారు. ఆ నియామక పత్రాన్ని మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి చలమల్ల కృష్ణారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ మరియు జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే ఆదేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. పార్టీ కోసం పనిచేసే వారిని అధిష్టానం గుర్తిస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఏపూరి సతీష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల అధ్యక్షుని నియామకానికి కృషిచేసిన ఏఐసీసీ, టి పి సి సి, డి సి సి, నాయకులకు, చలమల కృష్ణారెడ్డికి, పాల్వాయి స్రవంతి లకు, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ పార్టీ అభివృద్ధికి అనునిత్యం కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మందుగుల్ల బాలకృష్ణ, సీనియర్ నాయకులు రాస మల్ల యాదయ్య, చిలుకూరి అంజయ్య, చిలువేరు నరసింహ, జక్కడి చంద్రారెడ్డి, మినుగు గోపాల్, కరంటోతు రమేష్, జక్కలి శ్రీశైలం, చెక్క నరసింహ, మైలారం రాములు, చిలువేరు కృష్ణ, చిలువేరు రమేష్, రాచకొండ రమేష్ బాబు, బైకానీ నరేందర్, అందే నరేష్, లింగస్వామి, బద్దుల పరుశురాం, పి స్వామి, పాల్గొన్నారు.

# బండి సంజయ్ దిష్టి బొమ్మ దహనం

**కేతేపల్లి, ఏప్రిల్ 6 (మనం న్యూస్):** కేతేపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు వంటల చేతన్ కుమార్ అధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో చేతన్ మాట్లాడుతూ... పేపర్ లికేజీ ప్రధాన సూత్రదారి బీజేపీ నాయకుడు బండి సంజయ్ తెలంగాణ లోని విద్యార్థుల మధ్యలో చిచ్చుపెట్టి ఘర్షణ వాతావరణం కోసం బీజేపీ కుట్ర రాజకీయాలు చేస్తుందని, తెలంగాణ ప్రభుత్వం ని, బదనాం పాలు చేద్దాము అని, ప్రజలలో గందరగోళం సృష్టించి చిల్లర రాజకీయాలు చేయడానికి బీజేపీ పన్నాగం పండిందని, వారు తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నీ రాజకీయంగా ఎదురుక్కునే దమ్ములేక, దొంగ, కుటిల రాజకీయాలు బీజేపీ చేస్తుందని, ప్రజాస్వామ్యం పద్ధతిలో కెసిఆర్ గారిని ఎదురుక్కునే ధైర్యం లేకా, ముఖ్యమంత్రి రాజకీయంగా ఇబ్బంది పెట్టాలని చూస్తే, తెలంగాణాలోని బిఆర్ఎస్వి




నాయకులు ఊరుకునేది లేదని, బీజేపీ కి తగిన బుద్ది చెప్పుతాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు వంటేపాక కళ్యాణ్, అర్జగుల మధు, సాయి, మని,గంగరాజు,శివ,మల్లేష్,గణేష్,రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ పార్టీ 43వ, ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**చిట్యాల, ఏప్రిల్ 6 (మనం న్యూస్):** నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మండలం ఎలికట్టే గ్రామంలో గురువారం భారతీయ జనతా పార్టీ బూత్ కమిటీ అధ్యక్షుడు గుడిపాటి సందీప్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ 43వ,ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ముఖ్య అతిథిగా నల్లగొండ జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడు పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పల్లపు



బుద్ధుడు మాట్లాడుతూ బిజెపి పార్టీ మహా నాయకుల ఆత్మబలిదానాలతో వెలసిన పార్టీ ఇద్దరు వ్యక్తులతో మొదలుకొని నేడు ప్రపంచంలోనే అతిపెద్ద సభ్యత్వాలు నమోదైన పార్టీగా వెలిసిందన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ రాక్షస పాలన అవినీతి పాలన దొర పాలన అంతమొందించాలంటే ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త కంకణబద్ధులై పని చేయాలన్నారు. తెలంగాణ ప్రజల కూడా బిఆర్ఎస్ పార్టీని రానున్న ఎన్నికల్లో కూకటి వేళ్ళతో పీకి పడేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో గొలనుకొండ మదన్ మోహన్, దుబ్బాక నవీన్ రెడ్డి, చెరుకుపల్లి నాగరాజు, సోమనబోయిన విగ్నేష్, గుణగంటి రాఘవేంద్ర, ఉయ్యాల సుమంత్, కొండ రమేష్ లింగస్వామి రాజు పవన్ తదితరలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శన

## కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దైద రవీందర్

**నకిరేకల్, ఏప్రిల్ 6 (మనం న్యూస్)** : నకిరేకల్ మండల కేంద్రంలోని నిమ్మకాయల మార్కెట్ పక్కన ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని దైద రవిందర్ సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....రైతులు యాసంగి పంటను తీసుకొని వచ్చి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రాశులు పోసి దాదాపు 15 రోజులు అవుతున్న కొనుగోళ్ళు ప్రారంభించకపోవడంతో రైతులు ఎండలలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్లు ప్రారంభించి గోనే సంచులు , సుతిలి (పురికోస) , ట్రాన్స్ పోర్ట్ సమస్య లేకుండా చూడాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే,అధికారులు సమన్వయంతో పనిచేసి వెంటనే ధాన్యాన్ని గిట్టుబాటు ధరతో కొనుగోలు చేసి, వెంట వెంటనే కాంటాలు వేసి ధాన్యాన్ని తరలించే విధంగా చర్యలు తీసుకోవాలి.రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని, ఎండలు ఎక్కువగా ఉన్న నేపధ్యంలో తాగునీటి వసతి కల్పించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ ,కాంగ్రెస్ పార్టీ కేతేపల్లి మండల అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్ యాదవ్,ఎండి యూసుఫ్ , బీరవోలు ఉపేందర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు దేవిక , ధనమ్మ , తిరుపతమ్మ , చెనగోని రాజశేఖర్ గౌడ్ , వంటెపాక సతీష్ , నర్సింగ్ మహేష్ , వంటెపాక నక్షత్ , చెరుపల్లి సైదులు , పశుపతి , నల్గొండ మహేష్ , పందిరి సతీష్ , భాస్కర్ , రామ



చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాప్టిస్ట్ చర్చి కి 20 వేలు విరాళం అందచేసిన మాజీ ఎంఎల్ఏ వీరేశం

**నకిరేకల్, ఏప్రిల్ 6 (మనం న్యూస్):** నకిరేకల్ మండలంలోని మండలపురం గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన బాప్టిస్ట్ చర్చి కు తన వంతు సహకారంగా 20 వేల రూపాయలను గురువారం నాడు వారు చర్చిని సందర్శించి మతపెద్దలకు అందజేశారు. ఈ



సందర్భంగా పాస్టర్ ప్రార్థనలు నిర్వహించి, మాజీ ఎమ్మెల్యే వీరేశం నీ ఆశీర్వదించారు.

# హాలియా పట్టణం మార్కెట్ యార్డుని పరిశీలించిన ఎమ్మెల్యే భగత్

**హాలియా, ఏప్రిల్ 6 (మనం న్యూస్)** : మార్కెట్ యార్డులో అకాల వర్షాల వల్ల మార్కెట్ యార్డ్ లోకి వరద నీరు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించిన ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ . ఈ కార్యక్రమం లో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దలు, మున్సిపాలిటీ చైర్మన్ పార్వతమ్మ శంకరయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జువాజీ వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, టౌన్ అధ్యక్షులు చెరుకుపల్లి ముత్యాలు,



కౌన్సిలర్లు నల్లబోతు వెంకటయ్య, ప్రసాద్ నాయక్,ఎంపీటీసీ కొండ రమేష్, పులిమామిడి సర్పంచ్ వెంక రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు, బీఆర్ఎస్ నాయకులు జింకల ప్రసాద్, చెన్నయ్య, దోరేపల్లి వెంకన్న, సింగారం మహేష్, చెరుకుపల్లి చంద్రశేఖర్,తరి వెంకటయ్య, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి 43వ ఆవిర్భావ దినోత్సవం

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 6,(మనం న్యూస్):** బిజెపి 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గురువారం మండల కేంద్రంలో బిజెపి పార్టీ జెండాను మునుగోడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ అభివృద్ధి కోసం కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు దోనూరు వీరారెడ్డి, జిల్లా నాయకులు సూరపల్లి శివాజీ, వంగరి రఘు, దేవేందర్, భాస్కర నరసింహ, వెంకటాచారి, ఆత్కూరి రాములు, ఉప్పల లింగస్వామి, కోన్ రెడ్డి నరసింహ, బిక్షపతి నాయక్,కరంటోతు శ్రీను నాయక్, ఉప్పరగొని సంజీవ, జగత్ కుమార్, జక్కర్తి బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.



## పరీక్ష కేంద్రాల్లో ఏలాంటి సంఘటనలు జరగకుండా నిఘా ఉంచాలిః ఎస్పీ

**సూర్యాపేట ఏప్రిల్ 06 మనం న్యూస్ః** పదవ తరగతి పరీక్ష కేంద్రాల్లో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు లేకుండా విద్యార్థులు ప్రశాంత వైన వాతవరణంలో పరీక్షలు రాసే విధంగా పోలీసులు తమ విధులను నిర్వహించాలని ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఎంఎఎమ్(మొరిశెట్టి అంతయ్య మెమోరియల్), జడ్పీ ఉన్నత పాఠశాలతో పాటు వివిధ పరీక్ష కేంద్రాలలో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ......పరీక్ష కేంద్రాలలోకి మోబైల్ ఫోన్‌లను అనుమతి ఇవ్వవద్దని, ఎప్పటికప్పుడు కేంద్రాల వద్ద అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అన్నారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున గుంపుగుంపులుగా ఉండకుండా చూడాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులు పరీక్షలను బాగా రాసి మంచి ర్యాంకును సాధించాలని సూచించారు.



## 8న అర్వపల్లిలో జరిగే సమావేశాన్ని విజయవంతం చేయాలి

**తిరుమలగిరి ఏప్రిల్ 06 మనం న్యూస్ః** పూలే అంబేద్కర్ ఆశయ పోరాట సమితి ఆధ్వర్యంలో ఈ నెల 8న అర్వపల్లి మండల కేంద్రంలో జరిగే సమావే శాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఈదుల వీరపాపయ్య కోరారు. గురువారం పట్టణంలోని మార్కెట్ యార్డులో కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... వలస పాలన వద్దు ఇంటిపాలన ముద్దు అను కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బుడుగ మల్లేషయాదవ్, సభ్యులు బుక్క రాజు, తిరుపతి, ఆంజనేయులు, వెంకట్, ధనుంజయనేయులు, నర్సయ్య, సుధీర్ తదితరులు పాల్గొన్నారు



## నాణ్యతతో కూడిన పనులు చేయాలిః మంత్రి

**సూర్యాపేట టౌన్ ఏప్రిల్ 06 మనంన్యూస్ః** ఎక్కడ రాజీ పడకుండా నాణ్యతతో కూడిన పనులు చేసి కలిసి కట్టుగా పట్టణాన్ని అభివృద్ధి చేయాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. గురువారం మంత్రి క్యాంపు కార్యాలయంలో ఇటివల జరిగిన మున్సిపల్ కాంట్రక్టర్ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పటాయింది. అధ్యక్షుడుగా ఎన్నికైన సయ్యద్ జలీల్ పాషా ఆధ్వర్యంలో ఎన్నికైన ఆ సంఘం సభ్యులు మంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..... అభివృద్ధిలో కాంట్రాక్టర్లదే కీలక పాత్ర అని పేర్కొన్నారు. గుత్తేదారుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే పరిష్కారం కొరకు కృషి చేస్తానని హమీ ఇచ్చారు. అనంతరం నూతన అధ్యక్షునికి మంత్రి శాలువ కప్పి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తేదారులు యూసుఫ్‌ఖాన్, బాపూజీరావు, దాసరి కిరణ్, శ్రీనివాస్‌రెడ్డి, హరీఫ్, సందీప్, రవి, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వాన్ని బలహీన పరిచేందుకే లీకేజీ కుట్రలుః ఎమ్మెల్యే

**తిరుమలగిరి ఏప్రిల్ 06 మనం న్యూస్ః** బిఆర్ఎస్ ప్రభుత్వాని అస్థిన పరచడానికే భాజాపా ప్రయత్నిస్తుందని అందులో భాగంగా పేపర్ లీకేజీ కుట్రలకు తెర లేపుతుందని శాసన సభ్యుడు గాదరి కిషోర్ కూమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..... కేసిఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమంతో ప్రజల్లో వస్తున్న ఆధరణ చూసి ఓర్వలేకే బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పేపర్ లీకేజీలకు కుట్ర పన్ని ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అన్ని ప్రశ్న పత్రాల లీకేజీకి బిజేపి నాయకులకు సంబంధాలు ఉన్నాయని పరీక్షలు ముగిసేంతవరకు జైళ్లలో పెట్టాలని తెలిపారు. ప్రజా వ్యతీరేక విధానాలను ప్రశ్నించినందుకు సిబిఐ, ఈడీల విచారణ పేరుతో నాయకులను బయభ్రాంతులకు గురి చేస్తున్నారని, తాటకు చప్పుళ్లకు ఇక్కడ ఎవరు బయపడేవారులేరని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్ రఘునందన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు తిరుమని యాదగిరి, నాయకులు కొమ్మినేని సతీష్‌కూమార్, రవీందర్, తాటికొండ సీతయ్య పాల్గొన్నారు.



## గ్రామీణ వైద్యుల మహసభను విజయవంతం చేయండి

**నడిగుడెం ఏప్రిల్ 06 మనం న్యూస్ః** ఈ నెల 11వ తేదిన సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే ఆర్ఎంపి, పిఎంపి గ్రామీణ వైద్యుల సంఘం 11వ మహసభను విజయవంతం చేయాలని గురువారం మండల కేంద్రంలో ఆ సంఘం ఆధ్వర్యంలో కరపత్రానిన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... గ్రామీణ వైద్యులు ఎదుర్కోంటున్న సమస్యలు, తదితర అంశాలపై సూర్యాపేటలోని ఐఎంఎ ఫంక్షన్ హాల్ జరిగే ఈ సభకు అందరు హజరుకావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డితో, ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, శాసన సభ్యులు గాదరి కిషోర్‌కూమార్‌లు పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ వైద్యుల గురించి 428 జీఓ ను విడుదల చేయడంతో రాష్ట్రంలో ఉన్న వైద్యులు హర్షం వ్యక్తం చేశారు. అందులో భాగంగానే కేసారం గ్రామంలో 24 గుంటల స్థలాన్ని గ్రామీణ వైద్యుల సంక్షేమ భవనానికి కేటాయించడం జరిగిందని, దీనిని నిర్మించుకునేందుకు రూ. 50 లక్షలతో అంచన తో సంక్షేమ భవనాన్ని ఏర్పాటు చేసుకునేందుక రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు వీరబాబు, ప్రభాకర్, సత్యానారయణ, శ్రీరాములు, సైదులు, వెంకట్, నాగభూషణం, సందీప్, నాగేశ్వర్రావు, ఎల్లయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు ఉపయోగ పడేలా సేవ చేయాలిః వట్టె

**సూర్యాపేట టౌన్ ఏప్రిల్ 06 మనం న్యూస్ః** పదవి విరమణ అనంతరం మరో జీవితం సిద్దంగా ఉంటుందని అదే నిరుపేదలకు ఉపయోగపడే సేవ కార్యక్రమాలను చేపట్టాలని డిపిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రయివేటు ఫంక్షన్ హాలులో టిఎస్ ఆర్టిసిలో అసిస్టెంట్ మేనేజర్‌గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన భయ్య మల్లి కార్జున్‌యాదవ్ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... పదవి విరమణ కేవలం వయసుకు మాత్రమేని పేదలను ఆదుకునేందుకు చేసే కార్యక్రమాలకు కాదని అన్నారు. తోటివారికి సహయం చేసే గుణం ప్రతి ఒక్కరికి ఉండాలని, విధుల్లో భాగంగా కుటుంబానికి, బంధువులకు కేటాయించలేని సమయాన్ని పదవి విరమణ అనంతరం వారితో సంతోషంగా గడపవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగమంతుల స్వామి దేవాలయం చైర్మన్ కొడి సైదులు, డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, మట్టపల్లి సైదులు, శ్రీనివాస్‌రెడ్డి, తదతరులు పాల్గొన్నారు.





## గొర్రెల పెంపక దారులతో సన్నాహక సమావేశం

**తిరుమలగిరి ఏప్రిల్ 06 మనం న్యూస్ః** మండల పరిషత్ కార్యలయంలో గురువారం గొర్రెల పెంపకం దారుల సన్నాహ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల స్పెషల్ ఆఫీసర్ అనసుర్యా, తహసిల్దార్ రమణరెడ్డి, ఎంపిడిఓ ఉమేష్, వెటర్నరీ డాక్టర్ రజిత ఆయా గ్రామాల పంచాతి కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## జీ తెలుగులో సూపర్ క్వీన్ 2

**సూర్యాపేట టౌన్ ఏప్రిల్ 06 మనం న్యూస్ః** జీవితంలో తమకంటు సుస్థిర స్థానాన్ని సంపాందించుకుని, వడిదుడుకులను తట్టుకుని విజేతలుగా నిలిచిన నటీమణులతో సూపర్ క్వీన్ అనే రియాలిటీ షోను జీ తెలుగు ప్రారంభించింది. దీనికి కొనసాగింపుగా సూపర్ క్వీన్ 2 సీజన్‌ను మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. రియాలిటీ షోలో పది మంది మహిళలతో మధ్య పోరాటమే సూపర్ క్వీన్ కార్యక్రమం అని పేర్కొన్నారు. ఈనెల 9 మధ్యాహ్నం 12 గంటలకు తెలుగు చిత్ర పరిశ్రమలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి చందమామ కాజల్ అగర్వాల్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభం కానుందని తెలియజేసింది. ఈ సీజన్లో విద్యుల్లేఖ రామన్, లిఖిత మూర్తి, మౌనిక యాదవ్, ఎస్తర్, ప్రియాంక, సుస్మిత, పవిత్ర, ప్రశాంతి, సుహసిని వంటి బుల్లితెర నటీమణులతోపాటు తన డ్యాన్స్‌తో అభిమానులను సంపాంధించుకున్న కండక్టర్ కండక్టర్ ఝాన్సీ కిరీటం కొరకు పోటీ పడనున్నట్లు వెల్లడించారు. ఇందులో సూర్తివంతమైన ప్రదర్శనలు, వినోదభరితమైన టాస్కలతో ఆద్యాంతం ఆసక్తికరమైన కొనసాగుతుందన్నారు. ఈ నెల 16 నుండి రియాలిటీ షో ప్రారంభం అవుతుందని, ప్రతి ఆదివారం ఉదయం 11 గంటలకు వస్తుందని, ప్రేక్షకులు ఆదరించాలని కోరారు.



## విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలిః టిపియుఎస్



**సూర్యాపేట టౌన్ ఏప్రిల్ 06 మనం న్యూస్ః** పాఠశాల విద్యాశాఖలో ధీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న విద్యారంగ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు పర్వతం సంధ్యారాణి, యామ రమేష్‌లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కొరారు. గురువారం ఆ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ..... ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య కార్మికులు లేక పాఠశాలలు అపరిశుభ్రతకు లోను అవుతున్నాయని పంతుళ్లకు పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటనే మంజురు చేయాలని, ప్రతి నెల మొదటి తేదీ వేతనాలను చెల్లించాలన్నారు. హెల్త్ కార్డులు అన్ని ఆసుపత్రులలో చెల్లుబాటు అయ్యేలా చూడాలని, సిపిఎస్ రద్దు చేయాలని, మోడల్ స్కూల్, కేజివిపి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ వేసవిలో బదీలిలు, పదోన్నతులను పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ ఎస్ వెంకట్రావుకు అందజేశారు. ఈ నిరసన కార్యక్షక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగం పల్లి హరి ప్రసాద్, జిల్లా కోశాధికారి బ్రహ్మాచారి, తిరుమలేష్, శ్రీనివాసరావు, శేఖర్, జీతేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌చారి, సాయికూమార్, శ్రీధర్, నవీన్, సంతోష్‌కూమార్, చంద్రకళ, సురేష్, తదితరులు పాల్గోన్నారు.

# తెలంగాణలో బీజేపీదే అధికారం

### – బీజేపీ జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి
### – ఘనంగా బీజేపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**హుజూర్‌నగర్,ఏప్రిల్6,మనంన్యూస్ః** తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని 2023 ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని జిల్లా బీజేపీ అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి అన్నారు. భారతీయ జనత పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో బొబ్బా భాగ్యరెడ్డి పాల్గొని పార్టీని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో నిరుదోగ్య విద్యార్థులతో ప్రభుత్వం చలగాటం ఆడుతూ ప్రశ్నించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ను అక్రమంగా అరెస్టు చేయడం తుగ్లక్ పాలనకు నిదర్శమన్నారు. టీఎస్‌పీఎస్‌సీ పేపర్లు లీక్, 10వ తరగతి ప్రశ్నపత్రాలు లీక్ కావడం చూస్తే రాష్ట్రంలో ప్రభుత్వం పనిచేస్తుందా లేదా అని ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అసమర్థ పాలన వలన విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని అవినీతి ముఖ్యమంత్రిని, మంత్రులను అరెస్టు చేస్తామన్నారు. బండి సంజయ్ పై మాట్లాడే అర్హత ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి లేదని కమిషన్ల కోసమే లిఫ్టలను నిర్మిస్తున్నారని వాటి వలన రైతులకు ఎటువంటి ప్రయోజనం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఓబీసి మోర్చ అధ్యక్షులు అంబల్ల నరేష్, జిల్లా కార్యదర్శి తోట శేషు, అధికార ప్రతినిధి పత్తిపాటి విజయ్, ఇస్లావత్ బాలాజీ నాయక్, పట్టణ అధ్యక్షులు ఇంటి రవి, కొప్పేర సాయి, మస్తాన్‌రెడ్డి, నాగేంద్రచారి, సతీష్, శ్రీనివాస్‌రావు, కోటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## బూరుగడ్డ దేవాలయంలో కొనసాగుతున్న కల్యాణోత్సవాలు

### – గోదాదేవికి రూ. 5లక్షల విలువైన వెండిపట్టు చీర బహుకరణ



**హుజూర్‌నగర్,ఏప్రిల్6,మనంన్యూస్ః** మండల పరిధిలోని శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవాలయంలో జరుగుతున్న కల్యాణోత్సవాలలో భాగంగా గురువారం ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు, అలంకరణలు, పల్లకిసేవ నిర్వహించారు. దేవాలయ మాజీ చైర్మన్ కొత్త నాగరాజు–హరిప్రియ దంపతులు, కొత్త కళావతి, కామిశెట్టి స్వామి, కొండారెడ్డి, కుక్కడపు రామోహన్‌రావు, గెల్లి రంగారావు, మంత్రిప్రగడ వెంకటేశ్వర్‌రావు, అరున్‌కుమార్‌దేశ్‌ముఖ్, ఓరుగంటి పాండు, పిల్లలమర్రి నారాయణ, నాగుబండి విశ్వనాథం, బాసాని సాయిబాబా, మామిళ్ళపల్లి శ్రీనివాసచారి, బొలిశెట్టి నర్సింహరావు, చావా కిరణ్మయి, వీర్లపాటి రమేష్, యరగాని రామస్వామి దాతల సహకారంతో రూ. 5లక్షల 20వేల 1రూపాయల విలువైన 6కేజీల 200ల గ్రాముల వెండి పట్టుచీరను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎంపీ. లక్ష్మణ్‌రావు, అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గండు సైదులు, ధర్మకర్తలు బండ్ల పవన్‌కుమార్, ఆకుల గుర్వయ్య, గువ్వల రామకష్ణ, పార్థనబోయిన మట్టపల్లి, సురభి కుషేలు, నందిగామ అంజమ్మ,అర్చకులు ముడుంబై శ్రీనివాసచార్యులు, సింగరచార్యులు, అనంతచార్యులు, మనోహరచార్యులు, హరిష్‌కుమారచార్యులు, ఆలయసిబ్బంది గోవిందరెడ్డి, యరగాని రమేష్, కిరణ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి చేయూత



**హుజూర్‌నగర్,ఏప్రిల్6,మనంన్యూస్ః** మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో నిరుపేద కుటుంబానికి జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం జనసేన పార్టీ నియోజకవర్గ కార్యనిర్వహకులు సరికొప్పుల నాగేశ్వర్‌రావువిజయలక్ష్మీల కూతురు చైత్ర పుట్టినరోజు సందర్భంగా 25కేజీల బియ్యం, నిత్యవసర సరుకులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వహకులు వంశీ, సాయి, శివశంకర్‌లు మాట్లాడుతూ... జనచైతన్య ట్రస్ట్ ద్వారా రక్తదాన కార్యక్రమాలు చేపడుతూ ఆపదలో ఉన్నవారికి, నిరుపేదలకు సేవలందిస్తున్నామని, 15వ వార్డులో ఉన్న కుడితేటి నాగార్జున కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుకుని జనచైతన్య ట్రస్ట్ ద్వారా బియ్యం, నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనచైతన్య ట్రస్ట్ సభ్యులు కాశీ విశ్వనాథ్,బాబురావు, పిసాయినాయక్,అశోక్, చంటి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన బంజార నాయకులు



**తిరుమలగిరి ఏప్రిల్ 06 మనం న్యూస్ః** ముఖ్యమంత్రి కేసిఆర్ బంజార భవన్ నిర్మాణానికి నిధులను కేటాయింప జేయడంలో కృషి చేసిన స్థానిక శాసన సభ్యులు గాదరి కిషోర్ కుమార్‌ను గురువారం బంజార నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపిపి కొమ్మినేని సతీష్‌కూమార్, కిట్టు నాయక్, యాకోబ్, మహేష్, రవి నాయక్, లక్ష్మయ్య పాల్గోన్నారు.

## భాజాప ఆవిర్భా దినోత్సవం



**తిరుమలగిరి, ఏప్రిల్06(మనం న్యూస్)ః** భారతీయ జనతా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుమలగిరి మున్సిపాలిటి కేంద్రంలో పార్టీ కార్యాలయంలో తుంగతుర్తి తుంగతుర్తి ఇంఛార్జి కడియం రామచంద్రయ్య పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్బంగా మాట్లాడుతూ దేశంలో సిద్దాంతాల మూలంగా ఏర్పాటైన పార్టీ దేశంలో ఘన నియమము అభివృద్ధి సాధించిందని రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్టంలో అధికారం ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు కాపు రవికుమార్,కురాకుల వెంకటేశ్వర్లు, దీన్‌దయాల్, యాదగిరి, ఇమ్మడి వెంకటేశ్వర్లు , కొండ సోమయ్య, నిర్మల మల్లయ్య, ఈదునూరు యాకవరెడ్డి, వేల్పుల బంగారుస్వామి, సుభాష్‌రెడ్డి, వెంకన్న, తీపిరెడ్డి సోమిరెడ్డి, వంగరి సోమన్న, సంతోష్‌నాయక్, భద్రయ్య, శోభారాణి, వీరయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు. తిరుమలగిరి పాత గ్రామంలో కొండ సోమయ్య ఆధ్వర్యంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. తిరుమలగిరి మండల తొండ గ్రామంలో వేల్పుల బంగారు స్వామి ఆధ్వర్యంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 06 (మనం న్యూస్)ః** బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అర్వపల్లిలో జెండా ఆవిష్కరణ చేసిన నియోజకవర్గ కన్వీనర్ కాపా రవికుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు కూర శంకర్, మండల అధ్యక్ష, ప్రదాన కార్యదర్వులు పగిళ్ల శంకర్, కీర్తి వెంకటేశ్వర్లు, మారపాక రాములు, వేముల సత్తయ్య, బైరబోయిన నాగయ్య, యువమోర్చా నాయకులు బుర్ర జనార్ధన్, జిన్నె అశ్విన్, మంచాల నవీన్, పస్తాల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## గౌడుకొండ్ల గ్రామ సర్పంచి శ్రీదేవి శ్రీనివాస్‌లకు సన్మానం

### ......9వ వార్డు సభ్యురాలు మామిడి మాధవి పరమేష్



**చింతపల్లి ఏప్రియల్ 6(మనం న్యూస్):** చింతపల్లి మండలం గౌడుకొండ్ల గ్రామ సర్పంచి కొండూరి శ్రీదేవి శ్రీనివాస్‌లకు 9వ వార్డు సభ్యురాలు మామిడి మాధవి పరమేష్‌లు గురువారం పంచాయతీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు గజమాలతో సన్మానించి గ్రామాభివృద్ధికీ వారి కృషి ఆమోఘమన్నారు. దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ చేతుల మీదుగా ఆదర్శగ్రామంగా తీర్చదిద్దుటకు సర్పంచ్ శ్రీదేవి శ్రీనివాస్‌లుచేసిన సేవలను గుర్తించి మొదటి జాతీయ బహుమతి అందజేశారు. గ్రామంలోని మౌళిక వసతి సౌకర్యాల కల్పనకోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. గ్రామాభివృద్ధికీ ప్రతి ఒక్కరూ సహకరిస్తే..మండలంలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుటకు సిద్ధంగా ఉందన్నారు. అవార్డు తీసుకోవడం చాలా హర్షనీయమన్నారు.

## అంగరంగ వైభవంగా హన్‌మాన్ జయంతి

### .....చింతపల్లి సాయిసన్నిధిలో జై శ్రీరాం అనే నామస్మరణతో మర్మోగిని దేవాలయం



**చింతపల్లి ఏప్రియల్ 6(మనం న్యూస్):** చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీషిర్డి సాయిబాబా దేవాలయం (సాయి సన్నీధి)లో దేవస్థాన ఆలయ కమిటీ ఛైర్మన్ మంచికంటి ధనంజయ్య ఆధ్వర్యంలో గురువారం హన్‌మాన్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో గణపతి ప్రార్ధన,అఖండదీపారధన, స్వస్తిపుణ్యావాచనం, హన్‌మాన్ ఉత్సవ విగ్రహానికి పంచామృతాభిషేకం నిర్వహించి సహస్రనామావళి పూజలు భక్తి శ్రద్ధలతో జరిపారు. ఈ సందర్భంగా ఛైర్మన్ ధనంజయ్య మాట్లాడుతూ.....రూ.5 కోట్లతోఅన్నదాన భవనం ఏర్పాటు చేసుకోని ప్రతి నిత్యం ఆలయానికి వచ్చే భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేస్తున్నామన్నారు. ట్రస్టు సభ్యులు, భక్తుల సహకారంతో మరింత అభివృద్ధి- ఆధ్యాత్మిక చింతన కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. సన్నీధిలో సుమారు 300పైగా గోవులు పెంచుతున్నామని...హిందు ధర్మ పరరిక్షణ తన వంతుగా కృషి చేస్తున్నామన్నారు. ముక్కోటీ దేవతల స్వరూపం గోవులు.గోపూజ చేయడం ద్వారా మానసీక ప్రశాంతత లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కుంభం పుల్లా రెడ్డి, కోశాధికారి కొమిరిశెట్టి వెంకటయ్య, శ్రీనివాస్ సుదర్శన్ పాల్గొన్నారు.



## హైమాస్ట్ లైట్లు ప్రారంభం



**త్రిపురారం, ఏప్రిల్ 6(మనం న్యూస్) :** బడాయి గడ్డ తండలో ఎమ్మెల్సీ నిధుల నుండి సి.డి.పి ద్వారా 5 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన హైమాస్ట్ లైట్ల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి. స్థానిక ప్రజా ప్రతినిధులు,నేతలు,నాయకులతో కలిసి,కొబ్బరికాయలు కొట్టి,లైట్లను ప్రారంభించారు. ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూ బి.ఆర్.యస్ ప్రభుత్వం,గౌరవ ముఖ్య మంత్రి కేసీఆర్ ద్వారానే గ్రామాల్లో మెరుగైన అభివృద్ధి జరుగుతుందని, తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత సి.యం కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు.కేసీఆర్ చేసే అభివృద్ధి దేశం మన రాష్ట్రం వైపు చూసేలా చేసిన సి.యం కేసీఆర్ గారిని వచ్చే ఎన్నికల్లో,మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి(సాగర్)యం.పి.పి భగవాన్ నాయక్,స్థానిక సర్పంచ్ బాల నాయక్,మాజీ జడ్పీటిసి ధనవత్ ధన్ సింగ్ నాయక్,జిల్లా బి.ఆర్.యస్ నాయకులు మార్ధి భరత్ రెడ్డి, బెజ్జికల్ సర్పంచ్ కోటిరెడ్డి,రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ అనుముల అనంత రెడ్డి,జిల్లా బి.ఆర్.యస్ పార్టీ నాయకులు కలకొండ వెంకటేశ్వర్లు, త్రిపురారం గ్రామ రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ శ్యాంసుందర్ రెడ్డి,సొసైటీ డైరెక్టర్ మెరుగు నాగేందర్, బెజ్జికల్ నాగరాజు,ఇంజం రాం రెడ్డి,మాజీ ఎంపీపీ అల్లి పెద్ది రాజు యాదవ్,యువ నాయకులు రవి నాయక్,కోటిరెడ్డి, బైరం రవి,గ్రామస్తులు,నాయకులు, పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరం ప్రారంభం



**త్రిపురారం, ఏప్రిల్ 6(మనం న్యూస్) :** త్రిపురారం మండలం బోర్రయి పాలెం గ్రామ పంచాయతీలో త్రిపురారం ఎంపీపీ అనుముల పాండమ్మ శ్రీనివాస్ రెడ్డి, మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శంకర్ స్థానిక సర్పంచ్ కలకొండ వెంకటమ్మ సైదయ్య తో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు మోబాషర్ఫుద్దీన్, డిఎల్ఓ నాగయ్య, సిహెచ్ఓ తావు నాయక్, ౹ఉ౾ కోటేశ్వరరావు, మేఘన, ఆఖి మండల మాజీ ప్రధాన కార్యదర్శి రాయనా బోయిన వెంకటేశ్వర్లు యాదవ్,ఉప సర్పంచ్ లింగయ్య, పంచాయతీ కార్యదర్శి బిక్షపతి,వార్డ్ మెంబర్ లు దానావత్ పద్మ వెంకటేశ్వర్లు, సైదయ్య, పులిరామేశ్వరి, మనేమ్మ, కో- ఆప్షన్ నెంబర్ కోటయ్య, కత్తి వెంకటేశ్వర్లు, కత్తి భాస్కర్ కలకొండ బ్రహ్మం, ఊక లు జ్యోతి, అనిత ఆశ వర్కర్ లు సీత ,సాలి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వీర హనుమాన్ విజయోత్సవ ర్యాలీ

**మోత్కూర్, ఏప్రిల్ 6(మనం న్యూస్) :** హనుమాన్ ఉత్సవకమిటి ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ వీర హనుమాన్ విజయోత్సవ ర్యాలీ పోతాయిగడ్డ పాలసెంటర్ నుండి బస్టాండ్ వరకు నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులు జై శ్రీ రాం అని భక్తి తో ముందుకు సాగారు కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కాంబోజు మహేందర్,గుండు శ్రీను,గుణగంటి శ్రీధర్,బిళ్లపాటి గోవర్ధన్ రెడ్డి,,సకినాల వివేక్ పటేల్, దంతూరి భాను ,బండారు ప్రశాంత్ రెడ్డి,కోమటి జనార్దన్, కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి,శేఖర చారి, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ కోమటిరెడ్డిపై ఆరోపణలు సరికావు

### – డీసీసీ అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి



**నల్లగొండ, ఏప్రిల్ 6 (మనం ప్రతినిధి) :** టీ పి సి సి స్టార్ క్యాంపెయినర్, భువనగిరి లోక్ సభ సభ్యుడు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి పార్టీ మారుతున్నారు అంటూ పదే పదే మీడియా లో ఊహగానాలు మరియు దుష్ప్రచారం చేయడం దురదృష్టకరం అని నల్గొండ జిల్లా అధికార ప్రతీనిధి పాశం నరేష్ రెడ్డి అన్నారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో ఆయన మాట్లాడారు.అధికారపక్షం ఆడుతున్న మైండ్ గేమ్ కు ఇది నిదర్శనం.కాంగ్రెస్ పార్టీ శ్రేణులను గందరగోళానికి గురి చేయడంలో ఇది ఒక భాగం.ఒక గౌరవనీయమైన స్థాయిలో ఉన్న వ్యక్తి ని మానసిక క్షోభ కు గురిచేయడాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముక్తకంఠం తో వ్యతిరేకిస్తున్నాయి. నిత్యం జరిగే రాజకీయ కార్యకలాపాల లో ఏదో ఒక చిన్న సంఘటన ను, చిలువలు పలువల గా చేసి దుష్ప్రచారానికి పాల్పడడం రాజకీయాలలో హేయమైన చర్య.ఈ మధ్యన వెంకటరెడ్డితో చిన్న విభేదాలు తల ఎత్తిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అద్దంకి దయాకర్ సైతం ఈ విషయాన్ని ఖండించారని తెలిపారు. నాలుగు పర్యాయాలు శాసనసభ్యునిగా, రాష్ట్ర మంత్రిగా, ప్రస్తుతం పార్లమెంట్ సభ్యునిగా మరియు స్టార్ క్యాం పెయినర్ గా వ్యవహరిస్తున్న నాయకుని పట్ల మీడియా లో ఊహాగాన కథనాలు ప్రచారం చేయడం అనైతిక చర్యగా పేర్కొన్నారు. ఇటీవల రాహుల్ గాంధీ లోక్ సభ సభ్యత్వ అనహర్హత విషయంలో పార్లమెంట్ సభ్యుల తో కలిసి ఢిల్లీ లో నిరసన కార్యక్రమంలో వెంకట్ రెడ్డి పాల్గొన్నారని, హైదరాబాద్ గాంధీ భవన్ లో నిరసన దీక్షలో సైతం పాల్గొన్న విషయాన్ని గమనించాలని గుర్తు చేస్తున్నామన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినప్పటికీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లోని సీనియర్ నాయకులందరూ కలిసికట్టుగా పనిచేసి, రానున్న ఎన్నికల లో అధికార పార్టీ కి చుక్కలు చూపించడం ఖాయమన్నారు. ప్రత్యర్థులు కంటున్న కలలు అన్ని కలగానే మిగిలిపోతాయని గ్రహించాలని అన్నారు.

## మహిళా జర్నలిస్టుల ఆరోగ్య మీద దృష్టి పెట్టాలి

### నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

**నల్గొండ, ఏప్రిల్ 5(మనం ప్రతినిధి) :** మహిళా జర్నలిస్టులు ఆరోగ్య మీద దృష్టి పెట్టాలని నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు ఉమ్మడి నల్గొండ జిల్లా నల్గొండ, సూర్యాపేట,యాదాద్రి భువనగిరి జిల్లాలలో పని చేస్తున్న అక్రెడిటేషన్ కలిగిన, మీడియా సంస్థలలో గుర్తింపు కార్డ్ ఉన్న మహిళా జర్నలిస్టులకు గురువారం (ఏప్రిల్ 6) నల్గొండ జిల్లా కేంద్రం లోని జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ లో ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద ఆరోగ్య పరీక్ష లు నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎంఎల్ఏ కంచర్ల భూపాల్ రెడ్డి ప్రారంభించారు. ప్రభుత్వం ప్రత్యేకంగా మహిళా జర్నలిస్టులకు నిర్వహిస్తున్న కార్యక్రమం ను సద్వినియోగం చేసుకొని పరీక్షలు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం కింద మాస్టర్ హెల్త్ చెకప్ నిర్వహించి,రక్త పరీక్ష, బ్లడ్ షుగర్, డయాబెటిక్ పరీక్షలు, లిపిడ్ ప్రొఫైల్, థైరాయిడ్, కాల్షియం, మూత్ర పరీక్షలు, క్రియా టిన్, ఐఎఫ్‌టి, ఆర్ఎఫ్‌టి, ఇసిజి, ఎక్స్-రే, అల్ట్రాసోనోగ్రఫీ, మామోగ్రామ్, పాప్ స్మెర్ వంటి రోగనిర్ధారణ పరీక్షల తో పాటు , స్క్రీనింగ్ పరీక్షలు, మెడికల్ ఆఫీసర్ ఎగ్జామినేషన్, ఐ స్క్రీనింగ్, గైనకాలజీ పరీక్షలు మహిళలకు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ యం. సైది రెడ్డి,జిల్లా వైద్య శాఖ అధికారి డా.కొండల్ రావు,ఆసుపత్రి సూపరింటెండెంట్ లచ్చు నాయక్,జిల్లా పౌర సంబంధాల అధికారి పి.శ్రీనివాస్,డిప్యూటీ డి.యం.హెచ్. ఓ వేణు గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

### ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించిన అభిమానులు

**మునుగోడు ఏప్రిల్ 6 (మనం న్యూస్) :** హనుమాన్ జయంతి సందర్భంగా మునుగోడు మండల కేంద్రంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో బజరంగ్ దళ్, హిందు వాహిని, ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తదనంతరం వీరహనుమాన్ శోభాయత్రను మండల కేంద్రంలోని పలు విధుల గుండా ర్యాలిని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ హిందూమతంలో రామభక్త హనుమంతుడికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. హనుమంతుడి ఆరాధన అన్ని కష్టాలను తొలగించి, కోరుకున్న వరం దొరుకుతుందని నమ్మకం ఉందన్నారు.సనాతన ధర్మం ప్రకారం ఆంజనేయస్వామిని ఆరాధించి, పూజించిన భక్తుడికి సదా ఆయన ఆశీర్వాదం లభిస్తుందని ఎటువంటి భయం లేదా ఆటంకం లేకుండా సంతోషకరమైన జీవితాన్ని గడుపుతాడని తెలిపారు. ఈ శోభాయత్రలో భక్తులు,అభిమానులు కాషాయ జెండాలతో పెద్ద ఎత్తున పాల్గొని జై శ్రీరామ్ అంటూ



నినాదాలతో హోరెత్తించారు.ఈ కార్యక్రమములో బొడ్డు నాగరాజు గౌడ్,వేదాంతం గోపీనాథ్,పాలకురి నర్సింహ, సాగర్ల లింగస్వామి,దుబ్బ రాజశేఖర్,మిరియాల ప్రుద్విరాజ్, బొమ్మిడి కళ్యాణ్,రవివర్మ, పందుల రాజేష్, పులకరం సైదులు,మునగాల శ్రీనివాస్ చారి, ఏర్పుల క్రాంతి కుమార్, జీడిమడ్ల సునీల్ సులేమాన్, జిట్టగోని సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## గుర్రాల లక్ష్మమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లో మజ్జిగ పంపిణి



**భువనగిరి, ఏప్రిల్ 6 (మనం న్యూస్)** :గురువారం హనువమాన్ జయంతి సందర్భంగా గుర్రాల లక్ష్మమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుర్రాల లక్ష్మమ్మ ఫౌండేషన్ చైర్మన్ గుర్రాల శ్రీనివాస్, బీస్కుంట్ల సత్య నారాయణ, బర్రె జహంగీర్, బెండ శ్రీకాంత్, ఈరపాక నర్సింహా, మనోజ్, రాజు గీసా ఆనంద్ పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చండూర్, ఏప్రిల్ 5(మనం న్యూస్) :** చండూరు మున్సిపల్ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. స్థానిక మెయిన్ సెంటర్ లో మున్సిపల్ అధ్యక్షులు అన్నెపర్తి యాదగిరి పార్టీ జెండా ఎగురవేశారు. బూత్ పరిధిలో బూత్ కమిటీల అధ్యక్షులు పార్టీ జెండాలను ఎగురవేశారు. నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించిన అనంతరం పలువురు నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కోమటి వీరేశం, మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, కౌన్సిలర్ గుంటి వెంకటేశం, పాల్గొన్నారు.